ప్రతి ఇంటా సంక్షేమ ఆనందం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

గజపతినగరం రూరల్: ఏ ఇంటికి వెళ్లినా ప్రతీ నోటా జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల మాటే వినిపిస్తోందని, ఇంటింటా సంక్షేమ ఆనందం నెలకొందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు.మండలంలోని కాలంరాజుపేట గ్రామంలో సోమవారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.మహిళలు హారతులు పట్టారు. ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరాతీశారు. లంచాలు, అవినీతికి తావులేకుండా, సిఫార్సులతో పనిలేకుండా పారదర్శకంగా పథకాలు మంజూరవుతున్నాయని గ్రామస్తులు పలువురు బదులిచ్చారు. కొంతమంది గ్రామస్తులు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నారని, మళ్లీ ఆయన్నే ముఖ్యమంత్రిగా చేసి తీరుతామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రం కరువుకాటకాలతో తల్లడిల్లిపోయేదని, నేడు జగన్న పాలనలో సుభిక్షంగా ఉందని చెప్పారు. సీఎం జగన్ అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తున్నారని, టీడీపీ, జనసేన నాయకులు ఓర్వలేక ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేరోజు దగ్గర్లో ఉందని అన్నారు. స్థానిక సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, జెడ్పీటీసీ గార తవుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, ఇన్‌చార్జి ఎంపీడీఓ పప్పు సుదర్శన్, తహసీల్దార్ అరుణ, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బూడి వెంకటరావు, పార్టీ నాయకులు మండల సురేష్, బి.త్రినాథరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పల్లి సంజీవరావు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు సామంతులు పైడిరాజు, పీఏసీఎస్ చైర్మన్ కరణం ఆదినారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


గజపతినగరం రూరల్: వృద్ధురాలికి పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

ఓర్వలేక దుష్ప్రచారం

చీపురుపల్లిరూరల్(గరివిడి): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడుతో పాటు టీడీపీ నాయకులు ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. గరివిడి మండలంలోని తోండ్రంగి గ్రామంలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. అధికారులతో కలిసి గడపగడపకూ వెళ్లి పథకాలు అందుతున్నాయా, లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న సీఎం జగన్‌కు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. వైస్ ఎంపీపీ జి.వెంకటఅప్పలరాజు, ఎంపీడీఓ జి.భాస్కరరావు, ఎంఈఓ పి.రామారావు, స్థానిక నాయకులు పిల్ల అప్పలనాయుడు, జమ్ము సతీష్, కెంగువ మహేష్, పలు గుడివాడ తమ్మినాయుడు, కడుమల రాంబాబు, యల్లంటి పోలీస్‌నాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చీపురుపల్లిరూరల్(గరివిడి): లబ్ధిదారులకు సీఎం జగన్ సందేశ పత్రాన్ని అందిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

తలుపుతట్టి పింఛన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


కొత్తవలస: మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

కొత్తవలస: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే తలుపుతట్టి సామాజిక పింఛన్‌దారులకు పింఛన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ సర్కారు మాత్రమేనని, ఈ ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మేజర్ పంచాయతీలో సచివాలయం-1 పరిధి బాలాజీనగర్‌లో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు,మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లారు. పథకాలు అదుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు చెప్పిన సమస్యలను కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిని నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివని స్పష్టం చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశామని, రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామాల్లోనే రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందిస్తుండడంతో పాటు పంటలను కొనుగోలు చేస్తున్నామని వివరించారు. జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు మంజూరు చేశామని, జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఎస్.కోట నియోజకవర్గంలో ఇంటింట కుళాయిల ఏర్పాటుకు రూ.217 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. కొత్తవలస, ఎల్.కోట జెడ్పీటీసీలు నెక్కలి శ్రీదేవి,తూర్పాటి వరలక్ష్మి, స్థానిక సర్పంచ్ మచ్చ రామస్వామి, అప్పన్నపాలెం సర్పంచ్ కోన దేముడు, నాయకులు మేలాస్త్రీ అప్పారావు, బొంతల వెంకటరావు, పెనగంటి చెల్లయ్య, జి.రవి పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉపాధి పనులు ప్రారంభం


ఉపాధి పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, సూర్యనారాయణరాజు

గుర్ల: మండలంలోని గుజ్జింగివలస, కెల్ల గ్రామాల్లో ఉపాధి హామీ పనులను జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు సోమవారం ప్రారంభించారు. ఉపాధి హామీ అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ఠ వేతనం అందుతుందని వేతనదారులకు సూచించారు. పని ప్రదేశంలో తాగునీరు, నీడకోసం టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, కెల్ల సూర్యనారాయణ, కెల్ల సురేష్, కొంచాడ ఈశ్వరరావు, కెల్ల పైడిరాజు పాల్గొన్నారు.

నేవీ కమాండో మృతికి సంతాపం


మౌనం పాటిస్తున్న ఎంపీ బెల్లాన, ఎంపీపీ వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ శిరీష

చీపురుపల్లి: మండలంలోని పర్ల గ్రామానికి చెందిన నేవీ మెరైన్ కమాండో చందక గోవింద మృతికి మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు సంతాపం తెలిపారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు.

యాత కార్పొరేషన్ డైరెక్టర్‌గా రమణ


ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలుపుతున్న యాత కార్పొరేషన్ డైరెక్టర్ రమణ

కొత్తవలస: రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్‌గా మండలంలోని ముసిరాం గ్రామానికి చెందిన దమ్ము రమణను ప్రభుత్వ నియమించింది. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,మాజీ ఎమ్మెల్యే, ఎస్.కోట నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్‌ను రమణ కొత్తవలసలో సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

జామి: స్థానిక పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి భాగ్యరేఖ 64 మంది గర్భిణులకు సోమవారం వైద్యతనిఖీలు నిర్వహించారు. 22 మంది హైరిస్క్ గర్భిణులను గుర్తించారు. వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులు విధిగా పౌష్టికాహారం తీసుకుంటూ మందులు వేసుకోవాలని, వేసవి నేపథ్యంలో మరింత ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రానికి చెందిన కె.రవి ఆధ్వర్యంలో గర్భిణులకు భోజనాలు అందించారు. అనంతరం వెన్నె గ్రామంలో ఫ్యామిలీడాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. సీహెచ్‌ఓ ఫ్లోరెన్స్, హెచ్‌వీ భవానీ,తదితర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

దేవుపల్లి పీహెచ్‌సీలో..

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి పీహెచ్‌సీలో 40 మంది గర్భిణులకు వైద్యాధికారి సత్యవతి సోమవారం వైద్యపరీక్షలు చేశారు. ఆస్పత్రికి వచ్చిన గర్భిణులతో పాటు వారి సహాయకులు, రోగులుకు కొవ్వాడపేటకు చెందిన సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భోజనాలు అందజేశారు. వైద్య సిబ్బంది, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాల కోసం వినతి

గజపతినగరం: ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న హెచ్‌ఓ భూములకు సాగు హక్కు కల్పించడంతో పాటు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని మండలంలోని పురిటిపెంట గ్రామానికి చెందిన రైతులు తమకు తహసీల్దార్ ఎం.అరుణకుమారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. రైతులు హెచ్‌ఓ భూముల రైతుల కమిటీ, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణతో కలిసి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యను తహసీల్దార్‌కు వినిపించారు. ఆదినారాయణ మాట్లాడుతూ పూర్వం నుంచి గ్రామానికి చెందిన 358 మంది రైతులు సుమారు 500 ఎకరాల హెచ్‌ఓ భూములు (సెటిల్‌మెంట్ రికార్డులో పట్టాదారునిగా నమోదు కాని భూములు) సాగు చేస్తున్నారని, ఈ భూములకు సంబంధించి నాలా వారి ట్రస్టుతో కోర్టులో వివాదం నడిచిందని గుర్తు చేశారు.కోర్టు నుంచి రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, అయినా నేటికీ పట్టాలు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. భూ రీసర్వే చేసి రైతులకు పట్టాదారు పుస్తకాలు ఇప్పించాలని తహసీల్దార్‌ను కోరారు. గ్రామపెద్దలు మంత్రి నర్సింగరావు, సారికి బంగారునాయుడు, సత్యం అప్పలనాయుడు, గణపతి పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పనులను వేగవంతం చేయండి


మాట్లాడుతున్న ఎంపీ చంద్రశేఖర్

చీపురుపల్లి: ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మంజూరు చేసిన జలజీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లక్ష్యాలను చేరుకునే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి ఎంపీ హాజరై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. రక్షిత మంచినీటి విభాగం అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపిస్తున్న సమయంలో మండలంలోని పెదనడిపల్లి, నిమ్మలవలస, రావివలస, జి.ములగాం తదితర గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పనులు పూర్తయినప్పటికీ తాగునీటి సరఫరా జరగడం లేదని, కొన్ని చోట్ల లీకులు కూడా ఉన్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. వేసవి నేపథ్యంలో ఇప్పటికే జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించాల్సిందని వారు స్పష్టం చేశారు.ఎంపీ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పనులు త్వరగా పూర్తి చేసి ఈ వేసవిలోనే తాగునీరు అందించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పంచాయతీరాజ్ విభాగం సమీక్ష సమయంలో ఎంపీ మాట్లాడుతూ ఇంజినీరింగ్ అధికారులు చురుగ్గా పని చేయాల్సి ఉందన్నారు. ఎస్టిమేషన్లు వేయడం, పనులు పర్యవేక్షించడం, పూర్తయిన పనులకు బిల్లులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంలో జాప్యం జరుగుతోందన్నారు. ఇంతవరకు ఆర్‌ఈసీఎస్ పరిధిలో విద్యుత్ సేవలు అందేవని, తాజాగా ఏపీఈపీడీసీఎల్ నేతృత్వంలో విద్యుత్ సేవలు అందుతున్న నేపథ్యంలో రైతులు, వినియోగదారుల్లో గందరగోళం నెలకొందని నిమ్మలవలస ఎంపీటీసీ అధికార్లు శ్రీనుబాబు సభ దృష్టికి తీసుకొచ్చారు.ఎంపీ స్పందిస్తూ మండలంలో అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీఈపీడీసీఎల్ అధికారులకు సూచించారు. ఆర్‌ఈసీఎస్, ఏపీఈపీడీసీఎల్ ఏదైనా ప్రజల కోసమే పని చేస్తాయని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైస్ ఎంపీపీ పతివాడ లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దనరావు, కరిమజ్జి శ్రీనివాసరావు, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, అన్ని పంచాయతీల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డుగా వేసిన కంచె తొలగించాలి

వేపాడ: మండలంలోని చినగుడిపాల గ్రామానికి చెందిన జక్కాన వెంకటరావు గ్రామకంఠం, సీసీ రోడ్డుకు అడ్డంగా కంచె, రాళ్లు పెట్టడం వల్ల సమీప కుటుంబాల వారు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని జక్కాన రాజు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కంచె తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సీహెచ్ శ్వేతకు అర్జీ అందజేశారు.అర్జీలో పేర్కొన్న వివరాలు..గ్రామ కంఠం స్థలాన్ని వెంకటరావు గతంలో ఆక్రమించడంతో పాటు పక్కనే ఉన్న సీసీ రోడ్డుకు అడ్డంగా ఐరన్ రాడ్లు, కర్రలతో కంచె కట్టేసినట్లు తెలిపారు. సమస్యపై 2021 మే నుంచి పలు పర్యాయాలు వినతిపత్రాలు అందిస్తున్నప్పటికీ అధికారులు పరిష్కరించడంలేదని పేర్కొన్నారు. అధికారులు స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కంచె, గ్రామకంఠంలో ఆక్రమణలను తొలగించాలని కోరారు. ఈఓపీఆర్డీ సీహెచ్.సూర్యనారాయణ స్పందించి రోడ్డుపై కంచె వేసిన వ్యక్తికి తక్షణమే నోటీసు జారీ చేసి కంచె తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

సైబర్ నేరాలపై అవగాహన

కొత్తవలస: సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరుగుపోతున్నాయని, సైబర్ మోసగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బొడ్డు దేవి సూచించారు. మండలంలోని తాడివానిపాలెం గ్రామంలో ప్రజలకు సోమవారం ఆమె అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని, ఎటువంటి హామీ లేకుండా అప్పులు ఇస్తామని మొబైల్ ఫోన్లకు వచ్చే లోన్ యాప్‌ల సందేశాలను నమ్మవద్దని సూచించారు. బ్యాంకు ఖాతాల సమాచారం, ఏటీఎంల వివరాలను తెలియని వ్యక్తులకు చెప్పవద్దన్నారు.

బాల్య వివాహాలను నియంత్రిద్దాం


కొత్తవలస: సమావేశమైన అధికారులు



వేపాడ: మాట్లాడుతున్న ఎంపీపీ సత్యవంతుడు

కొత్తవలస: బాల్య వివాహాలను అరికట్టేందుకు పోలీసు, సమగ్ర శిశు సంక్షేమశాఖ అధికారులు సమష్టిగా పని చేయాలని కొత్తవలస సీఐ ఎస్.బాలసూర్యారావు అన్నారు. మండల కేంద్రంలో తన కార్యాలయంలో ఎంపీడీఓ వై.పద్మజ, సమగ్ర శిశు సంక్షేమ శాఖ వియ్యంపేట ప్రాజెక్టు సీడీపీఓ రొంగలి ఉమాదేవి, సహాయ సీడీపీఓ లక్ష్మీబాయితో సోమవారం సమావేశమయ్యారు. మండలంలో రోజురోజుకూ పెరిగిపోతున్న బాల్య వివాహాలను అరికట్టేందుకు ఉమ్మడి కార్యాచరణ అవసరమని చర్చించారు. గ్రామాల్లో బాల్య వివాహాలను అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలు, సచివాలయ మహిళా పోలీసులు అడ్డుకోవాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సీఐ సూచించారు. మంగళపాలెం గ్రామంలో 16 ఏళ్ల అమ్మాయికి వివాహం చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధమవుతున్నట్టు తెలియడంతో అధికారులు సోమవారం వారి ఇంటికి వెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు.

బాల్య వివాహాలను అరికడదాం..

వేపాడ: బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నియంత్రణపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండేవరకు వివాహం చేయకూడదన్నారు. సీడీపీఓ ఉమాదేవి మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. ఐసీడీఎస్ ఏపీఓ బి.లక్ష్మీబాయి, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ, వైద్యాధికారి రాజు, మండల వ్యవసాయ సలహా మండలి కమిటీ అధ్యక్షుడు ఈర్లి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల హామీతో ఆందోళన విరమణ

బొండపల్లి: గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా యడ్లపాలెం గ్రామానికి సమీపంలో పైపులైను కల్వర్టు కాకుండా స్లాబు కల్వర్టు నిర్మించాలని కోరుతూ యడ్లపాలెం,జె.గుమడాం,ఎం.కొత్తవలస గ్రామాల రైతులు కల్వర్టు నిర్మాణ ప్రాంతంలో సోమవారం ఆందోళ చేశారు. స్లాబు కల్వర్టు నిర్మిస్తేనే ఎగువన ఉన్న యడ్లవాని చెరువుతో పాటు,రిజర్వాయర్ నుంచి దిగువన ఉన్న పొలాలకు సాగునీరు అందుతుందని, పైపుల కల్వర్టు వల్ల సాగునీరు సక్రమంగా అందే అవకాశం లేదని రైతులు తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాస్‌మిశ్రా, ఎస్ఐ ఎస్.రవి రైతులు ఆందోళన చేస్తున్న ప్రాంతానికి చేరుకుని వారితో మాట్లాడారు. హైవే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని వారు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు,ఎం.కొత్తవలస,జె.గుమడాం గ్రామాల సర్పంచ్‌లు శ్రీనివాసరావు, చిన్నమ్మలు, నాయకుడు గోవింద రైతులకు మద్దతుగా నిలిచారు.

చీరల పంపిణీ

శృంగవరపుకోట: స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో హార్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఎస్.కోట, గంట్యాడ, పూసపాటిరేగ తదితర మండలాలకు చెందిన 30 మంది పేద మహిళలకు సోమవారం చీరలు పంపిణీ చేశారు. ఆ సంస్థ అధ్యక్షుడు ఎం.త్రినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక వాసవీ క్లబ్ చైర్మన్ హెచ్.నానాజీ పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం


బొండపల్లి: శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న పండితులు

బొండపల్లి: మండలంలోని దేవుపల్లిలో రాజరాజేశ్వరీదేవి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శివపార్వతుల కల్యాణం సోమవారం కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఆదుర్తి రామకృష్ణ విజయలక్ష్మి దంపతులు తొలిపూజ చేశారు. అనంతరం యండమూరి శ్రీనివాస్‌నాగరాజ్ ,రేవతి దంపతుల ఆధ్వర్యంలో వేదపండితులు దూసి శ్రీధర్ శర్మ కల్యాణం జరిపించారు. స్థానికులతో పాటు ఇతర గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

షిర్డీ సాయిథుడికి అన్నాభిషేకం

లక్కవరపుకోట: మండలంలోని లచ్చింపేట గ్రామంలో షిర్డీ సాయినాథ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సాయినాథునికి వేదపండితులు మధుకుమార్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు, అన్నాభిషేకం నిర్వహించారు. సాయింత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. ఆలయ ధర్మకర్త చాగంటి వెంకటరావు,లక్ష్మి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

సమస్యలకు సకాలంలో పరిష్కారం


బొండపల్లి: ఎంపీపీ చలంనాయుడుకు వినతి పత్రం అందజేస్తున్న గొల్లుపాలెం, కిలపర్తివాని పాలెం రైతులు

బొండపల్లి: ప్రజా సమస్యలకు అధికారులు సకాలంలో పరిష్కారం చూపాలని ఎంపీపీ చల్ల చలంనాయుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక 'స్పందన'కు ఎంపీపీ హాజరయ్యారు. అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 2021లో తుఫాను వల్ల కామరాజు చెరువుకు వెళ్లే దారిలో కల్వర్టుతో పాటు పొలాలకు వెళ్లే గోర్జు కొట్టుకుపోయిందని, కల్వర్టును బాగు చేసి పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గొల్లుపాలెం, కిలపర్తివానిపాలెం గ్రామాల రైతులు వినతిపత్రం అందజేశారు. ఎంపీపీ స్పందించి కల్వర్టు నిర్మాణంతో పాటు పొలాలకు రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు చేసి నివేదిక అందజేయాలని ఇరిగేషన్ ఏఈఈ ఆవాల సూరీడుకు ఎంపీపీ సూచించారు. సర్పంచ్ పోతల రమణమ్మ, నాయకులు పోతల కన్నంనాయుడు,రైతులు బండారు నారాయణప్పుడు,కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

గజపతినగరంలో..

గజపతినగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ పప్పు సుదర్శనం ఆధ్వర్యంలో స్పందన నిర్వహించారు. పురిటిపెంట గ్రామానికి చెందిన ఓ మహిళ ఇళ్ల స్థలం ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు.సందనపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ సూచించారు. తహసీల్దార్ ఎం.అరుణకుమారి, ఐసీడీఎస్ పీఓ పి.నాగమణి, గజపతినగరం పీహెచ్‌సీ వైద్యాధికారులు పుష్పాంజలి, డి.సుష్మ, పంచాయతీ ఈఈ అప్పలనాయుడు, తుమికాపల్లి పశువైద్య అధికారి శశిభూషణరావు, ఉద్యానవనశాఖ అధికారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు వినతులు

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో రెండు వినతులు అందాయని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. గడసాం గ్రామానికి చెందిన చందాపు లక్ష్మి తన అత్తమామలు మృతి చెందడంతో ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇప్పించాలని, అలాగే పెదకాదకు చెందిన పలువురు ఉపాధి హామీ వేతనదారులు తమ వేతనాల కోసం వినతిపత్రాలు అందజేశారు.

అవినీతి రహిత పాలన


కొత్తవలస: కొత్తవలసలో 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్‌ను ఇంటికి అతికిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాగుతోందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, పలు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్‌- మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నాలుగో రోజూ శృంగవరపుకోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఉత్సాహంగా కొనసాగింది. ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుతీరుపై సర్వే చేశారు. పథకాల కోసం ఎవరికైనా లంచాలు ఇవ్వాల్సి వచ్చిందా అని ప్రజలను ప్రశ్నించగా.. లేదు అనే సమాధానం వారి నుంచి వచ్చింది.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలనకు, గత టీడీపీ ప్రభుత్వ పాలనకు తేడాలను వివరించారు. అనంతరం లబ్ధిదారుల అనుమతితో ఇళ్లకు 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లు అతికించారు. ఎస్.కోట మండలం ధర్మవరం గ్రామంలో, కొత్తవలస మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


గుర్ల: గుజ్జింగివలసలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు


బొండపల్లి: సి.టి.కె.పల్లిలో పథకాలపై సర్వే చేస్తున్న ఎంపీపీ చలంనాయుడు


దత్తిరాజేరు: పాచలవలసలో గృహసారథులతో కలిసి స్టిక్కర్ అతికిస్తున్న సచివాలయ కన్వీనర్ గోవింద్


బొండపల్లి: గొట్లాంలో పథకాలను వివరిస్తున్న వైస్ ఎంపీపీ సరోజిని, పీఏసీఎస్ చైర్మన్ రమణ


మెరకముడిదాం: ఎం.రావివలసలో పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, గృహసారథులు


వేపాడ: దబ్బిరాజుపేటలో పథకాలు, పాలనపై సర్వే నిర్వహిస్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు


గజపతినగరం: పురిటిపెంటలో పథకాలను వివరిస్తున్న గృహసారథులు